# <u>పత్రికా ప్రకటన</u>

తేది.19.12.2017.

## <u>సెల్‌ఫోన్ మరియు నగదును దొంగతనాలకు పాల్పడే నిందితుని అరెస్ట్</u>

***అతని వద్ద నుండి మొత్తం సుమారు రూ. 21,100 నగదు స్వాధీనం***

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ నేరాలను అరికట్టి నిందితులను పట్టుకునేందుకు పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై సిసిఎస్ పోలీసు బృందాలు నగరంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.19.12.2017న సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధి అలంకార్ థియేటర్ వద్ద అనుమానాస్పదంగా తచ్చాడుతుండగా సిసిఎస్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితుడు పాత నేరస్తుడు గుంటూరు, కృష్ణా జిల్లా పరిసర ప్రాంతాలలో నేరాకు పాల్పడి జైలుకు వెళ్ళి బైలుపై బయటకు వచ్చి మరలా నేరాలకు పాల్పడి నట్లు వెల్లడి కావడంతో అతనిని అరెస్ట్ చేసి, **<u>అతని వద్ద నుండి రూ.21,100 నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.</u>**

**<u>అరెస్టు కాబడిన నిందితుని వివరాలు</u>**

1) గుంటూరు జిల్లా, శ్రావల్యాపురంకు చెందిన **ఆకుల దుర్గా అలియాస్ తోట రాజు అలియాస్ పొట్టి అలియాస్ తాటిపర్తి దుర్గ అలియాస్ తప్పెట్ల గోపి అలియాస్ నగనూరి రాజు (21)** (పాత నేరస్తుడు)

పై నిందితుడు చిన్నతనంలోనే తల్లి తండ్రులు చనిపోవుట వలన ఘంటా హనుక్ అను పాత నేరస్తుడు చేరదీసి తనతో గుంటూరు, విజయవాడ, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి జిల్లాలో ఘంటా నాగరాజు, నగనూరి ప్రసాదు మరియు ఘంటా ప్రేమ్‌కుమార్‌లతో కలసి పలుచోట్ల డబ్బులు, సెల్‌ఫోన్‌లు దొంగతనాలకు పాల్పడినారు.

2016వ సంవత్సరములో దొంగతనం చేయుచుండగా గుంటూరు జిల్లా సత్తెన పల్లి మరియు కృష్ణా జిల్లా జగ్గయ్యపేట పోలీసువారు పై నిందితుడిని మరియు ఘంటా దుర్గా దేవి, ఘంటా నాగరాజులను అరెస్టు చేసి జైలుకు పంపగా బైలుపై బయటకు వచ్చి మరలా తన పాత ప్రవృత్తిని మానకు, విజయవాడ కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో-3, మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, బస్టాండ్, ప్రకాశంబ్యారేజ్, గుణదల సెంటర్ నంది జనరల్‌స్టోర్సు మరియు దేవినగర్ రైల్వే ట్రాక్‌వద్ద పై నిందితుడు మరియు ఘంటా నాగరాజు, ఘంటా హనూక్, ఘంటా ప్రేమ్‌కుమార్‌లు కలసి నగదు మరియు సెల్‌ఫోన్‌లు దొంగిలించినట్లు వెల్లడి కాగా పై నిందితుడు దొరకగా మిగిలిన ముగ్గురు పరారిలో ఉన్నారు వారి కొసం సి.సి.ఎస్ టీమ్‌లు వారిని పట్టుకొవడానికి తగిన చర్యలు తీసుకుంటున్నారు.

ఈ నేపథ్యంలో ది.19.12.17న సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధి అలంకార్ థియేటర్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతన్న పై నిందితుడిని అరెస్ట్ చేసి, **<u>అతని వద్ద నుండి రూ.21,100 నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.</u>**

--xx--